# ఎగరేసిన ఎర్రని జెండా...

"ఏమే గంగీ ఆ ఓటలుకాడ ఆ నైట్లేటే - కళ్లు మెర్సిపోతున్నాయి. ఏటే యిశేషం?"

ఆ ప్రశ్న వేసింది - ఎర్రన్న. యాచకుడు. ఆ వృత్తి తప్ప మరో గత్యంతరం లేనివాడు. ఏ బీసీ నాటిదో ఓ గుడ్డ మొలకి చుట్టుకున్నాడు, ఏ రెయిల్వే వాడిచ్చేడో ఓ కోటు [చిణిదే] కప్పుకున్నాడు. గాజుగోళాలాంటి కన్నులవాడు. ముఖంలో నిరాశా - దైన్యమూ అనంతంగా వున్నవాడు. ఇల్లులేనివాడు. పైసా విదిలించే మహానుభావుల జాలి తప్ప - మేళ్ళా - కార్లూ — డార్లింగులూ - మోసాలూ - కృత్రిమాలూ ఏమీ అక్కర్లేనివాడు వృద్ధుడు.

"ఏమో - సీమ దొరవొచ్చినాడు కావాల ఎల్దాం పదబాబా. మెతుకులయినా ఆదేస్తారేమోరే?"

ఆ మాటలన్నది గంగి. పధ్నాలుగేళ్ళ బాలిక. చింపిరిజుత్తూ - చారెడేసి కళ్ళూ వున్న పిల్ల. బాగా మాసిన జాకెట్టూ - బాగా చిరుగులుపడి మాసిన పరికిణీ కట్టుకుంది. ఆమె గుండెలదగ్గర అటూ - ఇటూ రెండు ఇడ్లీలు పెట్టినట్టు ఎత్తుగా వుంది. ఆమెలో యౌవన ప్రాదుర్భావం ఎప్పుడా ఎప్పుడా అన్నట్టుంది. గంగి ఎర్రన్నకూతురు కాదు. ఎవరో మహాతల్లి కని పారేసిన రక్తపిండం! ఎవరికీ అక్కర్లేక పోయిన మాంసఖండం. దాన్ని పెంచి గంగిగా పెద్దదాన్ని చేసేడు ఎర్రన్న.

"ఇంత అద్దరాత్రేల బిచ్చమెవరిస్తారే గంగీ? దేశం సచ్చిపోయింది. ఏం దేశమో ఏమో!" అన్నాడు ఎర్రన్న.

ఆదేశం ఎక్కడో లేదు. ఈ భూమండలంలోనే - భరతఖండంలోనే వుంది. ఆ దేశంలో అన్నీ వున్నాయి. అక్కడ కులాలున్నాయి. మతాలున్నాయి. దేవాలయాలున్నాయి. చర్చిలున్నాయి. మసీదులున్నాయి. అమెరికా అప్పులున్నాయి. అమెరికానుంచి దిగుమతైన సినిమాలున్నాయి. సొంత "కల్చర్" వుంది. దిగుమతిచేసుకొన్న కల్చరూ వుంది. సొంత సాహిత్యం వుంది. దిగుమతి చేసుకున్న సాహిత్యమూ వుంది. అక్కడ ప్రజా

స్వామ్యం వుంది. పత్రికలున్నాయి. పెట్టుబడిదారీ వ్యవస్థవుంది. పెత్తందారీ వుంది. ప్రకృతి సంపదా డబ్బూ కలిగి సుఖంగా జీవిస్తున్న "కొందరు" వున్నారు. ఏమీ లేకుండా దారిద్ర్యం అనుభవిస్తున్న "ఎందరో" వున్నారు. ఒంటిని దాచుకోడానికి చీరముక్కయినా లేదని - వున్నా - అన్నీ చిరుగులేననీ వేదన పడేఆడవాళ్ళున్నారు. ఎన్నో చీరలున్నా ఒళ్ళు సరిగ్గా కప్పుకోని ఆడవాళ్ళూ వున్నారు. నైట్ క్లబ్బులున్నాయి. గూఢచారి సినిమాలు . జేమ్స్‌బాండ్ పిక్చర్లూ వున్నాయి.

లున్నారు ..కార్మికులూ, కర్షకులూ, విద్యార్థులూ వున్నారు. అందులో అన్యాయానికి బలైపోతూ - నోరు పెగల్చని వాళ్ళున్నారు. కడుపే కైలాసం అనుకునే వాళ్ళూ వున్నారు. తడిగుడ్డతో గొంతులు కోసేవాళ్ళూ వున్నారు. వీటన్నిటినీ మౌనంగా చూస్తూ — కిమ్మనకుండా నిశ్చలంగా వుండే మేధావులూ వున్నారు. ఆ దేశంలో కాపిటలిజం- సోషలిజం - కమ్యూనిజం -క్రోనిజం-

## రామవరపు వేణుగోపాలరావు

విస్కీ, బ్రాండీ, రమ్, జిన్ మొదలైన విదేశీ సరుకులతోబాటు స్వదేశీ సరుకు సారా కూడా వుంది. ప్రొహిబిషన్ కొన్నిచోట్లలోనేవున్నా సారా అమ్మకం అన్నిచోట్లా వుంది. నరమాంసం రుచి చూపించే వ్యభిచార గృహాలున్నాయి. పావలాకీ అర్థకీ అమ్ముడుపోయే ఆడదాని మానాలున్నాయి. అయిదుకీ పదికీ ఆత్మని అమ్ముకునే అధమాధములూ వున్నారు .... డాక్టర్లున్నారు .... ఇంజనీర్లున్నారు. ప్లీడర్లున్నారు. రాజకీయ నాయలున్నారు. భూస్వాము

గుండాయిజం అంటే అర్థాలు తెల్సిన వాళ్ళూ వున్నారు.

ఆ దేశంలోని ఓ నగరంలో ఓ కూడలి స్థలంలో ఒక పెద్ద హోటలుంది. అది ఆరంతస్థుల భవనం. ఆరోజు నక్షత్రాలన్నీ ఆకాశంనుంచి రాలిపడి ఆ భవనానికి అంటుకుపోయేయా అన్నట్టుంది. రాత్రి పట్టపగల్లావుంది. హోటల్లోపల జనం ఎంతో సందడి చేస్తున్నారు. అందులో క్రిస్టియన్స్ వున్నారు. హిందువులున్నారు. ముసల్మాన్లూ వున్నారు. అందరూ చాలా



ఆనందంగా త్రుళ్ళుతూ- పేల్తూ వున్నారు. సీసాల్లోని రంగురంగుల ద్రవాల్ని గాసుల్లోకి ఒంపుకొని తాగి మత్తెక్కుతున్నారు. ఆ మత్తులో ఆ నిషాలో ఇంద్ర ధనుస్సు అగ్నిపర్వతం మీదపడిముక్కలైనట్టు నవ్వుతున్నారు. తుళ్ళుతున్నారు.

ఇంత కోలాహలానికీ గోలకీ కారణం ఆవేళ డిసెంబర్ 31. రాత్రి పన్నెండుదాటగానే కొత్త సంవత్సరం, కొత్త నెల, కొత్త తేదీ వస్తాయి. అందుకే ఇంత సంరంభం. కొత్త సంవత్సరానికి ఆహ్వానం అది! పాత జీవితానికి స్వస్తి వాచకమది!

పన్నెండు దాటింది. జీరో అవర్ ప్రారంభం అయింది. గోల . గోల. నిషా ఎక్కిన కళ్ళు. కైపెక్కిన ఒళ్ళు. తడబడే కాళ్ళు, హోరుమని ప్రభం జనంలా రోడ్డుమీదికి దూసుకొచ్చేరు. కేకలు ..పిచ్చికేకలు ఈలలు..వెర్రి ఈలలు. పాటలు . పద్యాలు. .. నాట్యాలు అంతానడిరోడ్డుమీదే!

ఇది ఏసంస్కృతికి ప్రతిబింబమో!
ఏ నాగరికతపు రూపకల్పనో!!

పందుల్లా- రాబందుల్లా- డేగల్లా కట్టుతప్పి పిచ్చెక్కిన గుర్రాల్లా రోడ్డ మీద దౌడు తీస్తున్నారు. ఎక్కడేశా అరుపంటూ కన్పిస్తేచాలు- దాని బొమ్మలు పిడికిటో యిముడ్చుకుంటు న్నారు. ఇముడకపోతే కసిదీరా గొట్టు నాటేస్తున్నారు. జాకెట్లు చింపుతున్నారు. చీరలు వూడపీకుతున్నారు. బలవంతాన బుగ్గల్ని ముద్దులాడుతున్నారు. పదేనేళ్ళ బాలనుండి- అరవైయేళ్ళ వృద్ధురాలి దాకా అందరూ వాళ్ళ కళ్ళకి భువన మోహనంగా కన్పిస్తున్నారు. ఎందుకు? ఎందుకు? ఎందుకు? ఎందుకో ఎవరికీ తెలీదు. ఎందుకలా చేస్తున్నారో- ఏం చేస్తున్నారో తెలీని మదాంధత వాళ్ళని ఆవరించి-వూపిరి సలపకుండా చేస్తో న్నది.

కాకి చొరవీల్లేని కీకారణ్యం తగు లడ్తూ కరకర మంటున్న ధ్వని. పక్షులూ మృగాలూ మంటలకి వెరచి పారిపోతున్న రెక్కలల్లాడవ్వలూ- పద ఘట్టనలూ...సింహాలగర్జన్లూ-ఏనుగుల ఘీంకారాలూ ఖడ్గమృగ ప్రచండ విరావాలు—

అంతలో- ఆ అరగడియలో ఓ లేడికూన కేక.

"బాబా! బాబా!"

సింహనాదాల మధ్య- ఏనుగుల ఘీంకారాలమధ్య ఆ పిలుపెవరికీ విన పళ్ళేదు!

మళ్ళీ....

"బాబా! బాబా!...."

పులిపంజా ఏప్పచ్చేన రక్తపు మడుగు పారే చప్పుడులో- ఏనుగు కాలికింద పడి నచ్చుకి నచ్చు అయ్యే శబ్దంలో - ఆ పిలుపెవరికీ వినపడనే లేదు!!!

పదేనేళ్ళ నిండని సంగి శరీరం

ఇద్దరు గూండాల మధ్య చిక్కి-పోయింది. పిన్నీసుల్తో - పీటముడుల్తో నిండిన జాకెట్టుని చించి పీలికలు చేస్తున్నాడొకడు. మాసిందే అయినా తెలుపురంగు లంగాని ఊడలాగుతున్నాడొకడు.

'చెనకి' చూడ్డానికి లసమెది 'పగడాలమోవి' కాదు. కేవలం పాచికంపు కొట్టే పదేనేళ్ళ బాలిక నోరు!

'ముద్దులుంచ' డానికి - 'జిగిగోటి కత్తుల తీరు' దానికి ఆమెవి 'ముద్దు చెక్కులు' కావు - దైన్యంతో - దరిద్రంతో - నైరాశ్యంతో నీడలు నింపుకున్న తోలు తెరలు.

'వగవగ బిగిపట్టు' పట్టడానికి 'పుడుకుటకూ ఆమెవి 'గబ్బిగుబ్బలు' కావు. స్త్రీత్వం తెలిజేసే రొమ్ముల మొగ్గలు మాత్రమే!

'రతికేళి' 'దుముడు' గా సలపడానికి ఆమె ప్రౌఢ-వికసిత పుష్పం-కానే కాదు.

అయినా-ఎందుకిలా జరుగుతోంది?

ఏమైందని??

ఏ పెద్దల అండదండలతో వీళ్ళీ పని చేస్తున్నారు? ఏ ప్రజాస్వామ్యం-ఏ స్వాతంత్ర్యం వీళ్ళకీ హక్కిచ్చింది? యూనిఫారాలు చీకట్లో గుసగుసలాడూ ఈ మానభంగానికి ప్రత్యక్ష సాక్షిలౌతూ కూడా ఎంచేత మౌనవ్రతం పూనేరు? ఏ నాగరికత, ఏ సంస్కృతి ఏ స్వాతంత్ర్యం-ఏ ప్రజాస్వామ్యం-అర్ధ నాగరికత-ఏ విదేశీ నాగరికత-అసలు ఏ మానవత వీళ్ళనిలా చెయ్యమని లైసెన్సిచ్చింది..?

సమాధానం దొరికేలోగా - జరగాల్సిన బీభత్సకాండ జరిగిపోయింది. పదేనేళ్ళ బాలిక శరీరం - మానం హూనం నుగ్గు నూచం అయింది. రక్తంతో తడిసిన పరికిణీని కళ్ళతో అందుకున్నా డొకడు. గాల్లోకి ఎగరేసేడు. రక్తంలో మునిగిన ఒకప్పటి ఆ తెల్లని గుడ్డ ఎర్రగా మారింది. జెండాలా ఎగరేస్తూ ముందుకి తుళ్ళతూ పేలుతూ సాగిపోయేడతను!

సర్వం అపహరించబడ్డ ఆ బాలిక నిశ్చైతన్య అయి నేలమీద పడుంది. ఆ కట్టెలో ప్రాణం వుందో లేదో పోల్చలేనంత వికృతంగా వుంది. అలా అర్ధ నగ్నంగా పడివున్న ఆ బాలిక శరీరం ఓ వ్యవస్థకి-ఓ నాగరికతకి - పరిణతికి ముమ్మూర్తులా ప్రతిబింబం!

అలా-గతంలో ఎన్ని ఎన్ని ఎర్ర జెండాలో ఎగిరేయి. వర్తమానంలో ఎగురుతున్నాయి. భవిష్యత్తులోనూ ఎగుర్తాయి. ఇది సత్యం.

మరి అంతం ఎప్పుడు? ఎక్కడ? ఎలా???

ఆ ఎర్రని జెండా ఇంకా ఎగుర్తూనే వుంది!

***